

మీ జీకే.. ఓకేనా?

# కరెంట్ మీటర్

**1** 30 సంవత్సరాల తర్వాత ప్రతిష్ఠాత్మక కేన్స్ 2024 చిత్రోత్సవాలకు 'పామ్ డి ఓర్' విభాగానికి ఏ భారతీయ చలనచిత్రం ఎంపికైంది?

**2** పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ నుంచి పాకిస్థాన్ జాతీయ అసెంబ్లీ సభ్యురాలిగా ఇటీవల మాజీ ప్రధానమంత్రి బెనజీర్ భుట్టో, దేశ అధ్యక్షుడు ఆసిఫ్ అలీ జర్దారీ కూతురు ప్రమాణ స్వీకారం చేశారు. ఆమె పేరేంటి?

**3** అంతరిక్ష శాస్త్రంలో కొత్త అన్వేషణలకు ప్రతి ఏటా ఇచ్చే 'జాన్ ఎల్ జాక్ స్విగర్ట్ జూనియర్ 2024' పురస్కారం ఎవరికి ప్రకటించారు?

**4** పురుషుల టెన్నిస్‌లో అత్యంత పెద్దవయసులో ప్రపంచ నంబర్ వన్ స్థానంలో కొనసాగుతున్న ఆటగాడిగా స్విట్జర్లాండ్ టెన్నిస్ దిగ్గజం రోజర్ ఫెదరర్ రికార్డును అధిగమించిన స్టార్ ప్లేయర్ ఎవరు?

**5** వందల కోట్ల డాలర్ల మోసం కేసులో ఆగ్నేయాసియా దేశం వియత్నాంకు చెందిన ఓ రియల్ ఎస్టేట్ సంస్థ అధిపతికి ఆ దేశంలోని ఓ న్యాయస్థానం మరణ శిక్ష విధించింది. దీంతో వార్తల్లో ప్రముఖంగా నిలిచిన ఆ సంపన్న మహిళ ఎవరు?

**6** అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్‌కు చెందిన అంతరిక్ష సంస్థ బ్లూ ఆరిజిన్ న్యూషెపర్డ్ 25 మిషన్ ద్వారా తెలుగువాడైన ఓ పైలట్ అంతరిక్షంలోకి వెళ్లనున్నాడు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ 'పర్యాటకుడు'గా వార్తల్లో నిలిచిన ఆయన పేరేంటి?

**7** స్మార్ట్‌ఫోన్లతో మాట్లాడుకోవాలంటే సెల్ టవర్లు ఉండాల్సిందే. అయితే, చైనా దేశానికి చెందిన శాస్త్రవేత్తలు టవర్ల అవసరం లేకుండా నేరుగా ఉపగ్రహం ద్వారానే ఒక స్మార్ట్‌ఫోన్ నుంచి మరో స్మార్ట్‌ఫోన్‌కు మాట్లాడుకోవడాన్ని సుసాధ్యం చేశారు. ఆ ఉపగ్రహ శ్రేణి పేరేంటి?

**8** ఓ ఐపీఎల్ మ్యాచ్‌లో యాభై పరుగులు చేయడమే కాకుండా ఒక వికెట్‌తీసి, ఫీల్డింగ్‌లో క్యాచ్ పట్టిన తొలి అన్‌క్యాప్‌డ్ ప్లేయర్‌గా వార్తల్లో నిలిచిన సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్టు ఆటగాడు ఎవరు?

**9** భౌతికశాస్త్రంలో నోబెల్ పురస్కారం అందుకున్న శాస్త్రవేత్త ఒకరు ఇటీవల మరణించారు. పదార్థాలకు ద్రవ్యరాశి ఇచ్చే 'దైవ పదార్థాలు' (గాడ్ పార్టికల్స్) కూడా సృష్టిలో ఉన్నాయని ప్రతిపాదించిన ఆ శాస్త్రవేత్త ఎవరు?

**10** ప్రముఖ తెలుగు నటుడు రామ్‌చరణ్‌కు ఇటీవల తమిళనాడుకు చెందిన ఓ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది. అది ఏ విశ్వవిద్యాలయం?




















## జవాబులు

1. పాయల్ కపాడియా నిర్మించిన 'ఆల్ వి ఇమాజిన్ యాస్ లైట్'
2. ఆసీఫా భుట్టో జర్దారీ (షాహిద్ బెనజీరాబాద్ నుంచి గెలుపొందారు)
3. భారత్‌కు చెందిన చంద్రయాన్– 3 మిషన్ బృందానికి
4. సెర్బియా ఆటగాడు నొవాక్ జొకోవిచ్
5. ట్రువాంగ్ మై లాన్ (వాన్ థిన్ ఫాట్ అనే రియల్ ఎస్టేట్ కంపెనీ అధిపతి)
6. గోపీచంద్ తోటకూర
7. టియాంటాంగ్– 1 శ్రేణి (ఇటీవల ఈ వ్యవస్థలో మూడో ఉపగ్రహాన్ని విజయవంతంగా ప్రయోగించారు)
8. నితీశ్ కుమార్ రెడ్డి
9. బ్రిటిష్ భౌతికశాస్త్ర శాస్త్రవేత్త పీటర్ హిగ్స్
10. వేల్స్ యూనివర్సిటీ